సుఫల
www.aksharamtelugudaily.com
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం, 29 మే 2024 పేజీలు : 4



వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే..

# కఠిన చర్యలు

పినపాక పట్టి నగర్ రోడ్డు ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

పినపాక పట్టి నగర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల హెచ్చరించారు. ఆదివారం పినపాక పట్టి నగర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హర్షవర్ధన్ (14) కు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందించిన వైద్యం గురించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల జి.హెచ్.సి సూపరింటెండెంట్ రాధా మోహన్ ను మంగళవారం వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో గురి అయిన క్షతగాత్రులకు తక్షణ, మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలకు గురి అయినప్పుడు క్షతగాత్రులకు సరైన సమయంలో సరైన వైద్యం అందించడం ద్వారానే ప్రాణ నష్టం జరగకుండా చూడగలమని ఆమె తెలిపారు. క్షతగాత్రులకు అందించే వైద్యంలో సిబ్బంది మరియు వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవనిజిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీని మెరుగైన వైద్యం కోసం అని క్షతగాత్రులను వేరొక చోటకు పంపించడం తమ దృష్టికి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఆర్ఎంఓ పుష్పలత మరియు డ్యూటీ డాక్టర్లు పాల్గొన్నారు.

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/
అక్షరం న్యూస్

# కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...



2లో..



ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు మార్పు చేస్తే..

# క్రిమినల్ చర్యలు..

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లు ధ్వంసం

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్):** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో గత నెల రోజుల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లను గుర్తించి , మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో మంగళవారం రోజున సిరిసిల్ల బై పాస్ ప్రాంతంలో ధ్వంసం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా

మిగతా2 లో..

# నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి టాస్క్ ఫోర్స్ పోలీసులు

- ఇద్దరు నిందితుల అరెస్ట్..
- 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం, వాటి విలువ 16,50,000/-




**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందాలు 16 లక్షల 50 వేల విలువ చేసే మచిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. ఐదున్నర క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసామని రామగుండం కమిషనర్ ఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సిటీ కల్తి, నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకీల విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకరావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందని దానిలో బాగంగా

మిగతా2 లో..

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్ లారీ..



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 28, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ బస్టాండు నుండి హైదరాబాద్ వెళ్తున్న మంథని డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది.మంగళవారం రోజు సుల్తానాబాద్ బస్టాండ్ నుంచి మెయిన్ రోడ్డు పైకి వస్తున్న బస్సును పెద్దపల్లి వైపు డాంబర్ లోడ్ తో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీ కొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు గా ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత... అందరి బాధ్యత

**- జిఎంకేకే సింగ్‌రాయ**




**జ్యోతి నగర్ మే 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతంగా ఉంటామని ఎందుకోసం ప్రతి ఒక్కరూ తమ కాలనీలు ఇండ్ల సమీపంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్టిపిసి జి. ఎం. కె సింగ్ రాయి అన్నారు. ఎన్టీపీసీ రామగుండంఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం స్థానిక పర్మనెంట్ టౌన్షిప్ లోని కేంద్రీయ విద్యాలయంలో ఉద్యోగులు అధికారులు కలిసి సామూహికంగా చీపిర్లతో ఉడ్చి పరిసరాలను శుభ్రం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిఎం సింగ్ రాయి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలుగుతామని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ ఏజీఎంబీజయ్ కుమార్ సిక్ ధర్, ఎగ్జిక్యూటివ్ సోషల్ అధ్యక్షుడు ఎంజే నాయుడు శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## ఆత్మీయ స్నేహితుల అభినందన సన్మానం..



**జ్యోతి నగర్ మే 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా విజయం సాధించిన న్యాయవాది వరలక్ష్మిని ఆత్మీయ స్నేహితురాలు డాక్టర్ భాగ్యలక్ష్మి ఏ స్రవంతి మంగళవారం సన్మానించారు. శాలువా కప్పి పూలదండ వేసి అభినందనలు తెలిపారు. మరిన్ని పదవులు చేపట్టాలని కోరారు. న్యాయవాదిగా న్యాయం తరఫున నిలబడి విజయం సాధించాలని బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు. .. ఈ సందర్భంగా న్యాయవాది వరలక్ష్మి మాట్లాడుతూ ఎన్ని అవార్డులు వచ్చిన అన్ని గెలుపులు వచ్చిన బాల్య స్నేహితులు అంటే ఆత్మీయ సన్మానం నాకు చాలా ప్రేమ అని అన్నారు .

# ఆహారా నాణ్యత పాటించని హెూటల్స్, రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్‌కు బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు వినతి**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మే 28/అక్షరం న్యూస్ :** ఆహార నాణ్యతను పాటించని హెూటల్స్ రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా బిఎస్పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మంగళవారం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో రోజు రోజుకు పుట్టగొడుగుల్లా హెూటల్స్ రెస్టారెంట్లు పెరుగుతూ ఉన్నాయిఅన్నారు. అందులో అనేక హెూటల్స్ నాణ్యమైన ఆహారాన్ని అందించడం లేదు కనీసం ప్రభుత్వ నియమ నిబంధనలు కూడా పాటించడం లేదుఅని తెలిపారు.ఇటీవల కాలంలో అనేక హెూటల్స్ రెస్టారెంట్లు యాజమాన్యాలు ఎంతోకాలంగా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వండుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నాయని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా మరియు ఆహార నాణ్యత పాటించినటువంటి హెూటల్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు ముదిగొండ మండల నాయకులు బంక వీరభద్రం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# యుగపురుషుడు నందమూరి తారక రామారావు

**ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మే 28 /అక్షరం న్యూస్ :** నందమూరి తారకరామారావు ఒక యుగ పురుషుడని పేదల అభ్యున్నతం కోసం పనిచేసిన మహాత్ర నాయకుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసన్ షేక్ అజీమ్ లు అన్నారు. మంగళవారం నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా భద్రాచలం కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్నికల నిబంధనవలికి అనుగుణంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో 150 మంది వృద్ధులకు పాలు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవా కార్యక్రమాలు అదేవిధంగా పరిపాలన విధానాలు ప్రజా సంక్షేమ పథకాలు ఎన్టీ రామారావు వచ్చిన తర్వాతే భారతదేశం లో ప్రజా సంక్షేమం అంటే ఏంటో తెలిసిందని అన్నారు. ప్రతి పేదవాడికి కూడు గుడ్డ నీడ అనే నిదానంతో పార్టీ పెట్టి 9 నెలల లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన నిజమైన నాయకుడు ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు. అదేవిధంగా రెండు రూపాయలకే కిలో బియ్యం సగం రేటుకే జనతా వస్త్రాలు పేద ప్రజలకు పక్కా ఇల్లు మహిళలకు ఆస్తిలో సగభాగం దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు పద్మావతి యూనివర్సిటీ బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు దేశంలోనే మొట్టమొదటిసారిగా మైనారిటీలకు మైనార్టీ కార్పొరేషన్ ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ ప్రపంచంలో తెలుగువారు ఉన్నంతవరకు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ఆలోచనలకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తెలుగువారు ఉన్నంతకాలం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ నాలుగో తారీఖు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం ఆంధ్రాలో ప్రభంజనం సృష్టించి అధికారాన్ని చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడుసు మల్లి జగదీష్ చావ లక్ష్మీనారాయణ ఎండి అలీమ్ ఖాన్ బాసిన రామకృష్ణ రామారావు పరిమి శీను తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచాల రాజారాం కంభంపాటి సురేష్ కుమార్ కోనేరు రాము నూతలపాటి దాసయ్య పోటు వెంకటేశ్వరరావు బాసిన రామకృష్ణ రాఘవరావు దుక్కపాటి ప్రకాశరావు శ్రీనివాసరావు కొడాలి చంటి రాంబాబు తాళ్లూరు చిట్టిబాబు మహిళలు తాతా సీత కోనేరు గౌతమి తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులు

**- ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యుయేషన్ తప్పుల పై విచారణ జరిపించాలి....**

**- ఇంటర్ బోర్డ్ విద్యార్థులకు న్యాయం చేయాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: ఎస్. కే.ఫహీమ్ దాదా**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.28/ అక్షరం న్యూస్:** ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. కే.ఫహీమ్ దాదా ఆరోపించారు. మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందని, విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారని, ఫలితాలు అనంతరం మార్కులు చూసి షాక్ కి గురయ్యారని, రివాల్యుయేషన్, రీకౌంటింగ్ తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి



తప్పులు బయటపడ్డాయని, పేపర్ వాల్యుయేషన్ లో ఇష్టానుసారంగా పేపర్లు దిద్దారని వచ్చిన మార్కులు ఒకటైతే ఆన్లైన్లో ఇంకో రకంగా మార్కులు వేశారని, ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యువేషన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని ,పేపర్ వాల్యుయేషన్ ను ప్రైవేట్ కళాశాల, ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు చేస్తారని ,ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్హత లేని వారు పనిచేయడం వారిని వాల్యుయేషన్ కి కళాశాల యాజమాన్యాలు తోడవడంతో , వారు ఇష్టానుసారంగా వాల్యువేషన్ చేసి మార్కులు వేశారని, ఇంటర్మీడియట్ విద్య విద్యార్థులకు ఇంటర్మీడియట్ మార్కుల శాతం ఉన్నత చదువులో చాలా కీలకం అని, అలాంటి ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ లో తప్పులు దొర్లడం విద్యార్థుల విద్య భవిష్యత్తుకి నష్టం చేకూర్చుందని, సప్లమెంటు పరీక్షల తేదీని పొడిగించి రీకౌంటింగ్, రివాల్యుయేషన్ కు తేదీని మాత్రం పొడిగించలేదని ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులు రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఫీజులు కట్టే పరిస్థితి లేదని, వారు చాలావరకు కట్టలేకుండా పోయారని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు అని వారు ప్రశ్నించారు. వేలాది సంఖ్యలో విద్యార్థులు తప్పుడు వాల్యుయేషన్ వల్ల ఇబ్బందులు పడుతున్నా, ఇంటర్ బోర్డు ఇప్పటివరకు విద్యార్థులకు ఒక స్పష్టమైన భరోసా ఇవ్వలేదని, తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ వెంటనే ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని ఫహీమ్ దాదా హెచ్చరించారు.

# దుర్గ మాత ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు





**జ్యోతి నగర్ మే 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ లో గల దుర్గామాత ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను మంగళవారం ఆలయ వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గాయత్రి మాత,దుర్గామాత, సరస్వతీ మాత విగ్రహాలకు ఆలయ వేద పండితులు పాపిట్ల రాజ నరేంద్ర శర్మ, రమణాచార్యుల శ్రీకాంత్ తో పాటు కాళేశ్వరం దేవస్థానానికి చెందిన ఆలయ వేద పండితులు పాల్గొని శక్తి మాత లకు అలంకరణ జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా 108 కలశాలతో అష్టోత్తరం కలిసాభిషేకం ఘనంగా నిర్వహించారు.

అనంతరం బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు ముగింపు సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో హెచ్ఆర్ సీనియర్ మేనేజర్ రఘునాథన్ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ కమిటీ సభ్యుడు గిరి శర్మ, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షుడు.ఏం జె నాయుడు, గుర్తింపు సంఘం నాయకుడు వెంకటస్వామి, కార్పొరేటర్ కొలిపాక సుజాత తో పాటు కొలని కవిత రెడ్డి, సంధ్యారెడ్డి టౌన్షిప్ తో పాటు కాలనీలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు తెచ్చిన మహోన్నతమైన వ్యక్తిఎన్టీఆర్

**జనగామ జిల్లా/రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్ ) మే 28:** బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని టీడీపీ మండల అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు) అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను టిడిపి మండల అధ్యక్షుడు అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు) ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిగొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల వ్యవధిలో సమాజమే దేవాలయం,ప్రజలే నా దేవుళ్ళు అని నినాదంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.ప్రభుత్వంలో ఉన్నపుడు ప్రజలకు ఎన్టీఆర్ కుడు,గూడు, నీడ అనే సిద్ధాంతంతో అయన అధికారంలో ఉండగా చేసిన సంస్కరణలను గుర్తు చేసుకున్నారు.రాబోయే రోజుల్లో టీడీపీ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎడ్ల మల్లేష్ ,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఉమ్మగొని నరసయ్య ,పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ జహంగీర్, కొమురం జి, నకీర్త సత్తయ్య, పిన్నింటి మల్లారెడ్డి, మాల మల్లేశం ,పన్నాల శ్రీనివాస్, కాదునూరి మధుసూదన్, తుడి యాదగిరి, బిర్రు యాదగిరి, శాతర్ల రవి,పొదల లక్ష్మయ్య,ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# సహజ వనరులను పరిరక్షించుకుందాం..

**- మానేరు పరివాహ ప్రాంతాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిది.**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి**

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), మే 28, అక్షరం న్యూస్:** మానేరు పరివాహక ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. జిల్లాలో ఇసుక రీచ్ ల పేరుతో మానేరు విధ్వంసాన్ని అక్రమ తవ్వకాలను అక్రమ రవాణా గురించి సురేష్ రెడ్డి పోరాటం చేస్తూ వాటిని నిలిపివేయాలని చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసి విజయం సాధించిన సందర్భంగా సురేష్ రెడ్డిని సుల్తానాబాద్ మండలంలోని మానేరు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గం సహజ వనరుల సంపదతో కూడుకున్నదని,ఈ సహజ వనరు లను భవిష్యత్ తరాల కోసం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మానేరు వాగులో ఇసుక రీచ్ ల పేరుతో గత పాలకులు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తూ వందల లారీలు అక్రమంగా రవాణా చేస్తూ కోట్లాది రూపాయలను ఆర్జించారని ఆరోపించారు.



జీవనోపాధి కోసం మానేరు పరివాహక ప్రాంత గ్రామాల యువత ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తే అధికారులు ట్రాక్టర్లు పట్టుకొని జరిమానా పేరు తో ట్రాక్టర్లు సీజేస్తామంటూ బెదిరించారని వాపోయారు.ఇసుక రీచ్ పేరుతో జరిగిన మానేరు విధ్వంసం, పెద్ద ఎత్తున ఇసుక తరలింపుతో, భవిష్యత్తులో ఈ ప్రాంతంలో తాగు సాగునీటి కొరత తలెత్తబోతుందని, వాటిని నివారించేందుకు రైతుల ప్రయోజనం కోసం తాను పోరాడి రైతులకు అనుకూలంగా న్యాయాన్ని తీసుకువచ్చానని అన్నారు.

భవిష్యత్తులో కూడా మానేరు వాగులు రక్షించుకోవడానికి ప్రజలు కలసి రావాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన రైతులు యువకులు సురేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజి జెడ్పిటిసి గుర్రాల మల్లేశం, సత్యనారాయణ రెడ్డి, వేల్పుల రాజన్న పటేల్, కూకట్ల నాగరాజు, ఇగురం రామస్వామి, వడ్లకొండ మహేష్, సంతోష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురం గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...



**ఖమ్మం/ తల్లాడ మే 28 (అక్షరంన్యూస్):** తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.మంగళవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి సందర్భంగా తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో కేతినేని చలపతిరావు, వీర రామారావు, వెంకటరామారావు, పాముల కృష్ణారావు, కొమ్మినేని నరేష్ ,అనుకోలు శ్రీను, సాయినేని ప్రసాద్, రామోజీ, భద్రి వెంకన్న, వెంకటయ్య, వంశీ, రాంబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**




**ఖమ్మం/తల్లాడ మే 28 (అక్షరంన్యూస్) ఖమ్మం:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మంగళవారం నాడు స్థానిక సుందరయ్య భవన్ నందు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం అధ్యక్షుతన జరిగిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేస్తానని ప్రకటించిందని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో పంటల సాగుకు అప్పుల కోసం రైతులు తిప్పలు పడుతున్నారు. తీసుకున్న అప్పులు తీర్చలేక ప్రభుత్వం రాయితీ చెల్లించకపోవడంతో బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడంలేదన్నారు. దీంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. పండిన పంట విక్రయిస్తే వడ్డిలకే సరిపోతోందన్నారు. పంట సీజన్ ప్రారంభమైంది కాబట్టి వెంటనే నూతన రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీల అమలు చేయాలని కోరారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. సకాలంలో రైతుబంధు, రైతు బీమా, పింఛన్లు, అన్నదాతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సొంత ఇంటి నిర్మాణం పథకాన్ని అటకెక్కించారని తక్షణమే కాంగ్రెస్ ఇచ్చిన హామిలో భాగంగా రాష్ట్రమంతా అర్హులైన పేదలను గుర్తించి , అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని స్థలమున్నవారికి ఇందిరమ్మ ఇంటి పథకం పేరుతో ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.